



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 635 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర శుక్రవారం 09 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం


# సంక్షమం,అభివృద్ధే లక్ష్యం

## - మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను తెచ్చిన డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శమన్న సీఎం

## -ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వెల్లడి




మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా (పొదుపు సంఘాల) వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు" అని వివరించారు.

ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.

### ఆడబిడ్డలతో టీడీపీకి ప్రత్యేక అనుబంధం

తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు.

తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

### సంక్షమం, అభివృద్ధే లక్ష్యం

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్ధాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు లక్ష్మి

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 08 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి దుర్గ అన్నారు. మేడారంలో జీవనది ఫౌండేషన్ సభ్యులు గత ఆరు సంవత్సరాలుగా జాతర కంటే ముందుగానే మేడారం వెళ్ళి అక్కడ సమ్మక్క సారక్కల దర్శనం చేసుకుంటారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి దుర్గ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు అమ్మవార్లకు ఒడిబియ్యం, బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. అనంతరం ప్లాస్టిక్ నివారణ కోసం అక్కడకు విచ్చేసిన భక్తులకు జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ చేసి పర్యావరణం పరిరక్షణ కోసం పలు సూచనలు తెలియజేశారు. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రాంగణం చుట్టూ పడేసిన ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు ఏరివేసి చెత్తను వుడ్చి శుభ్రం చేశారు. సమ్మక్క సారక్కల దర్శనార్థం వచ్చిన భక్తులకు పర్యావరణం, దేవాలయాల పరిరక్షణ, శుభ్రత మీద జీవనది ఫౌండర్ అధ్యక్షురాలు ఇంటి లక్ష్మి దుర్గ అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ సభ్యులు హరి రఘుప్రియ, శ్రీలత, రమాదేవి, కృష్ణకుమారి, భాగ్యలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఏం అన్నాడో నేనూ అదే అన్నాను: కేటీఆర్



రేవంత్ రెడ్డిని విమర్శించిన తర్వాత తనను అనాలన్న కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమని సంబోధించారో, తాను అదే వ్యాఖ్య చేశానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 'పప్పు' కాదని, 'ముద్దపప్పు' అని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు తాను కూడా అదే పదం ఉపయోగించానని ఆయన స్పష్టం చేశారు.

"రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అసభ్యకర పదాలు మాట్లాడితే కోపం వచ్చి, నేను కూడా రాహుల్ గాంధీని ఒక మాట అన్నాను. నా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారు. కానీ, నేను కొత్తగా ఏమీ అనలేదు. రేవంత్ రెడ్డి అన్న మాటనే నేను అన్నాను. మీ రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీని 'పప్పు' కాదు 'ముద్దపప్పు' అని అన్నారు. కాబట్టి ఆ విమర్శలు ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డిపై చేయండి. మీ సోనియా గాంధీని మీ రేవంత్ రెడ్డి 'బలిదేవత' అన్నారు. అలాంటి వ్యక్తిని తీసుకువచ్చి మీరు ముఖ్యమంత్రిగా చేశారు. తనను ముఖ్యమంత్రిగా చేసిన రాహుల్ గాంధీని 'ముద్దపప్పు' అని అన్నది రేవంత్ రెడ్డే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ 'దద్దమ్మ' కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం రైతులు కుస్తీలు పట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఒక్క బస్తా యూరియా కోసం కూడా భారీ క్యూలైన్‌లలో గంటల తరబడి నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి క్రాప్ హాలిడేలు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో యూరియా కోసం కుస్తీలు లేవని, విత్తనాల కోసం పోటీ లేదని, కరెంటు కష్టాలు లేవని, క్రాప్ హాలిడేలు లేవని ఆయన వెల్లడించారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. కేవలం 10 శాతం పనులు పూర్తి చేస్తే వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉన్నా ఈ ప్రభుత్వం ఆ పని చేయడం లేదని విమర్శించారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని, తన బాస్‌కు కోపం వస్తుందనే భయంతో రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన అన్నారు.




# బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిడి

### - విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మ నాయక్

### -10వ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ

### -వెనుకబడిన విద్యార్థుల కోసం 'రెమెడియల్ టీచింగ్ణ ఉ వార్డెన్లకు కీలక ఆదేశాలు









కందుకూరు,

కందుకూరు పట్టణంలోని సాంఘిక సంక్షమ శాఖ బాలుర వసతి గృహం (నెం.1)ను ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. లక్ష్మ నాయక్ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో కల్పించబడుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు మరియు పారిశుధ్యాన్ని ఆయన క్షణ్ణంగా పరిశీలించారు.క్షత్రస్థాయి పరిశీలన ఉ నాణ్యతపై సంతృప్తి తనిఖీలో భాగంగా డిడి వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న అల్పాహారాన్ని (ఉప్మా, చట్నీ) ఆయన స్వయంగా రుచి చూసి, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం టాయిలెట్లు, బాత్రూమ్‌ల నిర్వహణ, లైట్లు, ఫ్యాన్ల పనితీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక నిఘా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిప్యూటీ డైరెక్టర్ కింది ముఖ్యమైన ఆదేశాలను జారీ చేశారు.నిరంతర పర్యవేక్షణ: విద్యార్థులు క్రమం తప్పకుండా హోం వర్క్ చేస్తున్నారా? పాఠాలు అర్థం చేసుకుంటున్నారా? అనే అంశంపై వార్డెన్లు నిరంతరం నిఘా ఉంచాలి. 100 రోజుల ప్రణాళిక: 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన '100 రోజుల ప్రత్యేక ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలి.

రెమెడియల్ టీచింగ్: చదువులో వెనుకబడిన (ఏ బి సి డి (గ్రేడింగ్) విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి అందరితో సమానంగా ముందుకు తీసుకురావాలి.నైపుణ్యాభివృద్ధి: కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.ఆరోగ్యం – పరిశుభ్రతే ప్రాధాన్యం

వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థులకు కాచి వడపోసిన మంచినీటినే అందించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షమం, మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం. రమేష్ మరియు ఇతర వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

### నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి.. తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన విద్యుత్ శాఖ మంత్రి



కావలి,

కావలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండాలంటే కొత్త సబ్‌స్టేషన్ అత్యవసరమని వివరించారు.విద్యుత్ సరఫరాలో తరచూ జరుగుతున్న అంతరాయాల వల్ల గృహ వినియోగదారులు,వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు.కావలి నియోజకవర్గ అభివృద్ధికి విద్యుత్ మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ అంశాలపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి తక్షణమే స్పందిస్తూ, కావలి నియోజకవర్గానికి సంబంధించిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నూతన సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు..

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం పరిశీలించిన సి ఐ మల్లికార్జున


గుడ్లూరు,

గుడ్లూరు మండలం చెమిడిద పాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణాన్ని కంభం సీఐ మల్లికార్జున గురువారం రాత్రి సందర్శించారు. సిఐ మల్లికార్జునరావు కు, ఓగూరుకు చెందిన హరికృష్ణ లను ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు సాదరంగా ఆహ్వానించి స్వామివారి ప్రసాదాలను అందించారు. గతంలో గుడ్లూరు ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో ఆలయ నిర్మాణానికి మల్లికార్జున 10,116/రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల గురించి హనుమంతరావు వారికి వివరించారు.



## బీద మనోజ్ జన్మదిన వేడుకలు

కావలి, గురువారంరోజున రాజ్యసభ సభ్యులు డా.బీద మస్తాన్ రావు యాదవ్ ముద్దుల తనయుడు "బీద మనోజ్ "జన్మదినోత్సవం సందర్భంగా బీద మస్తాన్రావు అభిమానులు మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, కావలి కాపు నాయకులు నువ్వుశెట్టి జనేష్ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అదితిగా పాల్గొన్న కావలి డీఎస్పీ పి. శ్రీధర్. కావలి (స్త్రవఎం )జిమ్స్ బాలికల అనాధ శరణాలయం లో బాలికల చేత కేక్ కట్ చేయించి వారికి భోజనం వడ్డించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పేద పిల్లలు మధ్య జన్మదిన వేడుకలు జరపడం సంతోషకరమని డిఎస్పీ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మార్కస్, రావులకొల్లు శివాజీ ,తదితరులు పాల్గొన్నారు.





## అరుంధతి పాలెం లో కార్డెన్ సర్చ్



కావలి, ;నెల్లూరు జిల్లా.... కావలిలో గురువారం రాత్రి స్థానిక అరుంధతి పాలెం నందు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు కావలి డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. ముగ్గురు సీఐలు నలుగురు ఎస్సైలు 50 మంది సిబ్బందితో 350 ఇళ్లు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. గంజాయి కత్తులు ఉన్నాయేమో అని పరిశీలించడం జరిగిందన్నారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 27 బైకులు,ఇద్దరు రౌడీ షీటర్ లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.ట్రాఫిక్ రూల్స్ గురించి అక్కడ వారికి వివరించడం జరిగింది. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతుంటే పోలీస్ లకు తెలపాలని ఆయన తెలిపారు





## చక్కా కేశవను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు





కందుకూరు, కందుకూరు పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా,ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా నియమితులైనందుకు డాక్టర్ చక్కా వెంకట కేశవరావుని ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించినారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కేశవ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం చిన్న అల్లూరయ్య(జి సి ఏ), శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట నరసింహాశీ, ఆర్యవైశ్య నాయకులు, కోట కిషోర్ బాబు, రవ్వా శ్రీనివాసులు, తటవర్తి శివన్నారాయణ, మురారి శెట్టి స్వామి, దేసు శ్రీనివాసులు, దేసు వెంకటేశ్వర్లు, ఇన్నమూరి శీను, తటవర్తి జానమ్మ, కంకణాల వెంకటేశ్వర్లు, చీదెండ్ల కృష్ణ, ముక్కాల మయూరి, పేటేటి కృష్ణ, కోట వెంకటేశ్వర్లు(కెసిఆర్) ఇమ్మడి శెట్టి సుధాకర్, చిన్ని శ్రీనివాసులు, మురారిశెట్టి బాలాజీ, సమోసా శివ,కందుకూరు బుల్లి రాజు(రోహిత్) తదితరు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## కలవళ్ల మెడికల్ క్యాంపు

వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలవళ్ళ సచివాలయంలో కలవళ్ళ గ్రామంలో పి హెచ్ సి డాక్టర్ ఎస్ శివ సిద్ధప్ప నాయుడు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది, అలాగే పారిశుధ్యం పైన మండల ఎంపీడీవో శంకరరావు ఆధ్వర్యంలో శానిటేషన్,వాటర్ టెస్టింగ్,అవన్నీ పరిశీలించడం జరిగినది,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.శివరామయ్య,సూపర్వైజర్ కె పద్మావతి జ్వరాలు,పరిసరాల పారిశుధ్య పైన ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి ఎం లు ఏఎన్ఎమ్ లు ఆశా కార్యకర్తలు కలవళ్ళ గ్రామంలో ఇంటింటికి,తిరిగి ఫీవర్ సర్వే,నిర్వహించి డాక్టర్ శివశత్రప్ప నాయుడు సమక్షంలో మెడికల్ క్యాంపు 55 మంది కి వారికి కావలసినటువంటి చికిత్స చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి,మహిళా పోలీస్ ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.




## సెల్ ఫోన్ రిపేర్ సర్వీసింగ్ నందు ఉచిత శిక్షణ

ఒంగోలు,

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత పురుషులకు సెల్ ఫోన్ రిపేర్ మరియు సర్వీసింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 19వ తేదీ నుండి ఫిబ్రవరి 18వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 19 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ 95733633141 ఫోన్ నెంబర్ ను సంప్రదించవలెనని కోరారు.

## 14వ తేదీనుండి జరిగే జాతీయస్థాయి ఎడ్ల పందెములకు దద్దాలను ఆహ్వానించిన తాటిపర్తి

కనిగిరి టౌన్,

సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా గౌరవ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుభాశీస్సులతో యర్రగొండపాలెం లో నియోజకవర్గం శాసనసభ్యులు,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుండి జరుగు జాతీయ స్థాయి ఎడ్ల పందెములకు గురువారం కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ,ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తమ్ముడు తాటిపర్తి కిషోర్,స్టేట్ రైతువిభాగం సెక్రెటరీ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షడు కృష్ణారెడ్డి,వీరితోపాటుఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# మందాటి చెరువు ఆక్రమణలు ఎందుకు తొలిగించడం లేదు.

## ఆక్రమణలు తొలగించక పోతే ఉద్యమం తప్పదు.-ఆర్. డి. ఓ కు వినతిపత్రం ఇచ్చిన వామపక్ష పార్టీలు.

కావలి,
అధికారులే మందాటి చెరువు అలుగు కాలువ ఆక్రమణలు గుర్తుంచినకూడా ఎందుకు తొలగించడం లేదని =ఱూ ను వామపక్ష పార్టీలు నిలదీసాయి.
మందాటి చెరువు అలుగు కాలువ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని గురువారం =ఱూ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు.
ఈ సందర్భంగా వామపక్ష నాయకులు పసుపులేటి పెంచలయ్య, కృష్ణ( సిపిఎం), కరవది భాస్కర్ (అడ్వకేట్), కొప్పర్తి నాగరాజు, టి.బోసు ( సిపిఐ), ఎల్.లక్ష్మరెడ్డి (సిపిఐ ఎంఎల్ ) తదితరులు మాట్లాడుతూ...ఆక్రమణలు అధికారులు గుర్తుంచి మార్కింగ్ చేసి 20 రోజులు పైగా గడిచిందని, మార్కింగ్ పరిధిలో ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలు తక్షణమే తొలిగించాలని వామపక్ష పార్టీలు వినతిపత్రం ఇచ్చిన కూడా 10 రోజులు దాటిందని అయినా ఆక్రమణలు తొలగించలేక పోవడానికి కారణం ఏమిటని =ఱూ ను ప్రశ్నించారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని అన్నారు.కావలి నియోజకవర్గంలో ముఖ్యంగా కావలి పట్టణంలో చెరువులు, కుంటలు కాలువలు ఆక్రమణలు పెరిగిపోతున్నాయి అని అన్నారు. మీడియా మరియు వామపక్ష పార్టీలు ఒకవైపు ఆందోళన చేస్తున్నా మరోవైపు ఆక్రమణదారులు చెరువులు కుంటలలో భారీ నిర్మాణాలు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అక్రమ నిర్మాణాలు జరిగేటప్పుడు ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులు నిద్ర నటిస్తూ ఆక్రమణలు బయటపడ్డాక మార్కింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. అక్రమ నిర్మాణాలకు కావలి మున్సిపల్ అధికారులు ఎలా ప్లాన్ అప్రూవల్ ఇస్తున్నారని కరెంటు అధికారులు ఎలా కరెంటు ఇస్తున్నారని అన్నారు.అవి అక్రమ నిర్మాణాలని తెలిసిన కూడా అన్ని శాఖల అధికారులు అవినీతి మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణాలకు దొడ్డిదారిన అనుమతులు ఇస్తున్నారని అన్నారు.కావలి ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాలను కాపాడతానని, హైడ్రాతో



ఆక్రమణను అడ్డుకుంటానని చెప్పి ఒకటిన్నర సంవత్సరం దాటినా కూడా హైడ్రా ను ఎందుకు ప్రయోగించలేదని ప్రశ్నించారు. ఆనాడు వామపక్ష పార్టీలతో కలిసి గత ప్రభుత్వం ఆక్రమణల పైన దోపిడీలు పైన ప్రశ్నించిన తెలుగుదేశం, జనసేన పార్టీలు నేడెందుకు ప్రశ్నించడం లేదని, వారి మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.
ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు కు వ్యతిరేకంగా, ముందు తరాలకు వారి కి లేకుండా పోతున్న ప్రభుత్వ స్థలాలైన చెరువులు, కుంటలు, కాలువలు, బావులు, స్థలాల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న వెంకయ్య నాయుడు




గుంటూరు,
గుంటూరులోని మలినేని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలకు హాజరైన ముఖ్య అతిథి మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు. ఈ వేడుకలను ప్రారంభించి తనదైన శైలిలో ప్రాసలతో విద్యార్థులను ఉర్రూతలూగించి, ఉత్సాహభరిత ప్రసంగం, సందేశం ఇచ్చిన వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమంలో మలినేని గ్రూప్స్ (కళాశాలల) చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీ లో సంక్రాంతి సంబరాలు



కావలి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలు మేరకు టిడ్కో గృహసముదాయాలలో సంక్రాంతి సంబరాలు"మన ఇల్లు -మన సంక్రాంతి" నినాదం తో కావలి పురపాలక సంఘం వారి యొక్క ఆధ్వర్యంలో నిర్వహించబడింది . లబ్దిదారుల యొక్క సహకారంతో కాలనీని శుభ్రం చేయడంతో పాటు లబ్దిదారులకు టీ,స్పూన్ నిమ్మకాయ ,మ్యుజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయడం జరిగినది . లబ్దిదారులమధ్య స్నేహ పూరిత సంబందాలు మెరుగుపరచుకోవడమే కాక అంతరించి పోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు చేసుకోవడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ చూసించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,మెప్మాసిబ్బంది,వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కలవళ్ళలో పారిశుద్ధ్య చర్యలు




వలేటివారిపాలెం మండలం కలవళ్ళ పంచాయతీలో శానిటేషన్, ఓహెచ్ఎస్ ట్యాంక్ లను సుభ్ర పరిస్థితి క్లోరినేషన్ కార్యక్రమాలను చేపట్టారు. గురువారం ఎంపీడీవో వై శంకరరావు ఆధ్వర్యంలో గ్రామంలో పలు అంతర్గత రహదారులలో పారిశుద్ధ్య చర్యలు, వాటర్ టెస్టింగ్ చేశారు. పంచాయతీ పరిధిలోని ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు స్థానిక తాగునీటి బావిలో బ్లీసింగ్ కలిపి క్లోరినేషన్ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో శంకరరావు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు మోదేపల్లి లక్ష్మీనరసింహం మోదేపల్లి నారాయణ మోదేపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు శిబిరంపై దాడి

వలేటివారిపాలెం సాయంత్రం 5:30 ఆ ప్రాంతంలో ఎస్ ఐ కోడి పందేలు ఆడుతు న్నట్లు సమాచారం రాగా, ఎస్ ఐ మరిడి నాయుడు సిబ్బందితో వెళ్లి, చుండి - కాకర్ల పాలెం గ్రామాల మధ్య పొలాల్లో కోడిపందేలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను, ఒక కోడి, మరియు 1,205/- రూపాయలు నగదు స్వాదినం చేసుకున్నారు. వారిని రేపు కోర్ట్ లో హాజరు పరుస్తారు. ఇంకొక ముక్య విషయం ఏమనగా,రాబోవు సంక్రాంతి పండుగ సందర్బంగా, ఎవరయినా కోడిపందేలు గాని, పేకాటలు గాని ఆడిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో ఎస్ ఐ మరిడి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనమంతా ఆరోగ్యంగా ఉంటాం..-ఎంపీడీవో ఆర్ గంగాధర్

వెలిగండ్ల,
పచ్చదనం పరిశుభ్రతల భాగంగా మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో గురువారం మండల ఎంపీడీవో ఆర్. గంగాధర్ గ్రామంలో పేడదెబ్బలను, మరియు సైడ్ కాలవలను పూడికలను తీయించి శుభ్రపరచడం జరిగినది. అలాగే ఇంటి పన్నుల కలెక్షన్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ఎవరికి వారు మన ఇంటి తో పాటు మన పరిసరాలను కూడా శుభ్రంగా ఉండే విధంగా తోడ్పాటు అందించాలని అప్పుడే మనమంతా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ లక్ష్యంగా అధికారులంతా పనిచేయాలని ప్రజలు కూడా ప్రతి గ్రామాల్లో అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎన్ వినోద్,గ్రామ సర్పంచ్ పెద్దలు, మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉగ్ర కు శుభాకాంక్షలు తెలిపిన పోకూరి రాంబాబు

కందుకూరు, :,ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించబడిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని గురువారం కనిగిరిలో వారి నివాసంలో ఏపీఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్ పోకూరి రాంబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఈ డబ్ల్యూ ఐడిసి డైరెక్టర్ గా నియమించబడ్డానని తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఏపీఈడబ్ల్యుడిసి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న కొన్ని పనుల గురించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చర్చించారు.

## చంద్రబాబు నాయుడు, ఇంటూరి నాగేశ్వరరావు లకు పాలాభిషేకం







గుడ్లూరు,
పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చి, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపినందుకు మండల కేంద్రమైన గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకి పాలాభిషేకం చేసారు. పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చినందుకు మన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుకుంటూ పాలాభిషేకం చేయడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలోకి మార్చేందుకు శాయ శక్తుల కృషి చేసినందుకు ఎమ్మెల్యేకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అమరా మాల్యాద్రి, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, ధామా
వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ రమణమ్మ, మద్దసాని కృష్ణ, జంపాల ప్రసాద్, తుమ్మలపెంట కొండయ్య, గోకరాజు రమణయ్య, తదితరులు పాల్గొన్నారు

# చెన్నకేశవులు అకాల మరణం బాధాకరం..

## -మాజీ ఎమ్మెల్యే కదిరి



మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 08 : పి.సి.పల్లి మండలంలోని చిన్నవరిమడుగు గ్రామానికి చెందిన వీరపునేని చెన్నకేశవులు అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. చెన్నకేశవులు గురువారం హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# విశ్వోదయలో 10వ తరగతి విద్యార్థుల ప్రగతి పరిశీలన.

కావలి, ;
స్థానిక డాక్టర్ లక్ష్మ కృష్ణారావు విశ్వో దయ బాలుర ఉన్నత పాఠశాలకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండల విద్యాశాఖ అధికారి బండి.గోవిందయ్య విచ్చేసి పదవ తరగతి విద్యార్థులను పరిశీలించి వారికి స్లిప్ టెస్ట్ లలో వచ్చిన మార్కులను వారి పురోభివృద్ధిని గురుంచి ఆరా తీసి సంక్రాంతి సెలవుల సమయంలో హాస్టల్ విద్యార్థులందరూ ఇంటిదగ్గర సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని, ధైర్యం విడనాడకుండా ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరమైన పోటీ మధ్య పరీక్షలు రాసి విజయం సాధించాలని ఉద్భోటించారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన ప్రతి ఒక్కరికి తన సొంత నిధుల నుండి 5వేల రూపాయల చొప్పున ఇవ్వగలనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం.ఎన్ ద్వారకానాథ్ చౌదరి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కావలి అభివృద్ధికి అమరావతిలో మూడు రోజులుగా బిజీగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన కావలి ఎమ్మెల్యే...... పంచాయతీరాజ్ రోడ్లపై వినతి..
-కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కావలి
కావలి నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని గత మూడు రోజులుగా అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులను కలుస్తూ బిజీ బిజీగా ఉన్నారు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి.నియోజకవర్గానికి అవసరమైన పలు అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఈ క్రమంలో ఈరోజు అమరావతి సెక్రటేరియట్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.కావలి నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పలు రోడ్ల అభివృద్ధి పనులపై వివరమైన వినతిపత్రాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అందజేశారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రోడ్ల అభివృద్ధి అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు.పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న రహదారుల అభివృద్ధి జరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలు చేకూరుతుందని తెలిపారు.ఈ విషయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ, కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం తప్పకుండా అందుతుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజల తరఫున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు...

# ముందస్తు సంక్రాంతికి ముస్తబు అవుతున్న జేగురుపాడు.

కడియం
తెలుగు రాష్ట్రాలలో పల్లెసీమలకు,సంక్రాంతి పండగ ముఖ్యమైనది. మహానగరాలు, పట్టణాల్లో ఉద్యోగాలు రీత్యా తరలివెల్లినవాళ్ళు, తిరిగి సొంత గ్రామానికి వచ్చేవారు, అత్తవారింటి కి వచ్చే అల్లుళ్ళు లతో సంక్రాంతికి గ్రామాలు సందడిగా ఉంటాయి. ముందస్తుగా ఈవారం రోజులు కుటుంబస్థులతో సందడిగా వుంటూ పుట్టిపెరిగిన గ్రామాన్ని అంతటిని తిరుగుతూ తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గడుపుదామని కొండంత ఆశలతో స్వగ్రామానికి వచ్చే గ్రామస్థులకు పరిశుభ్రమయిన గ్రామంగా స్వాగతం పలకటానికి,గ్రామాన్ని అందంగా, పరిశుభ్రంగా తీర్చి దిద్దటానికి జేగురుపాడు గ్రామ పంచాయతీ ముందస్తు సన్నాహాలు చేస్తున్నది. ఈ సంక్రాంతి పండగకు స్వాగతం పలకటానికి కడియం మండలం జేగురుపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ కార్యదర్శ అయినవిల్లి శ్రీనివాస్ లు పారశుధ్య కార్మికులతో వీదులను శుభ్రంచేయుస్తున్నారు. పార్కులను అందంగా తీర్చి దిద్దుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ చంద్ర స్టాలిన్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని, అలాగే ప్రతి మనసుల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కావలి అభివృద్ధిపై మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్‌ను కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

కావలి,
కావలి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కావలి శాసనసభ్యులుకావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈరోజు అమరావతిలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ,సంక్షమ శాఖ,నెల్లూరు జిల్లా ఇంచార్జి మంత్రి, ఎన్.ఎండీ.ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలనుమంత్రిదృష్టికి తీసుకెళ్లారు.కావలి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు ఉపయోగపడే పథకాల అమలు వంటి అంశాలపై ఎమ్మెల్యే మంత్రి పరూఖ్ తో విస్తృతంగా చర్చించారు.కావలి అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండీ.ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ,కావలి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కావలి ప్రజలకు మేలు చేసే ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం అందుతుందని తెలిపారు.

# పీఎం విశ్వకర్మ లబ్ధిదారుల ఒక్కరోజు అవగాహన సదస్సు

## - విశ్వకర్మ సదస్సులో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లికి ఘన సన్మానం..

ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా ఒంగోలు హోటల్ కావేరి గ్రాండ్ లో గురువారం మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్గార గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (మీవీజు) వారు ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల ఒక్కరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రకాశం రీజియన్ ఐ. సత్యజిత్ హాజరై మాట్లాడుతూ. ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారుల ఒకరోజు ప్రోగ్రాంలో భాగంగా లబ్ధిదారుల యొక్క సమస్యలను నివృత్తి చేసి. ప్రభుత్వ సంక్షమ పథకాలను బ్యాంకు ద్వారా అందిస్తున్న విషయాల గురించి క్లుప్తంగా తెలియపరిచారు.పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు ఏ సమస్య వచ్చినా స్వయంగా మమ్మల్ని సంప్రదించాలని తెలియపరిచారు. వీంఎవ డీఎఫ్ఓ ఆఫీస్ విశాఖపట్నం నుండి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సాూ రెడ్డి మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ స్కీం లో 3 లెవెల్ క్లియర్ అయి వారి యొక్క మార్కెటింగ్ కెపాసిటీని పెంచడం కోసం. కేంద్ర ప్రభుత్వ అందజేస్తున్న వివిధ రకాల ఆర్థిక పథకాలను లబ్ధిదారులకు తెలియపరచి. దరఖాస్తుదారులందరికి మొత్తం ఇచ్చే విధంగా తగు సలహాలు సూచనలు అందించారు. మరి కొంతమంది వక్తలు పాల్గొని మాట్లాడుతూ. ఆర్థిక అక్షరాస్యత గురించి. పొదుపు ఇన్సూరెన్స్. ప్రతి ఒక్క వ్యక్తి విధిగ ద్వారా కలిగుండాలని అన్నారు. బ్యాంకుల ద్వారా ఆర్థిక సేవలు పొంది వారి జీవన విధానం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ





కార్యక్రమంలో ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి. ూ చంద్రారెడ్డి అధ్యక్షత వహించగా. ఖ్రాదీ జిల్లా మేనేజర్ వంశీకృష్ణ. ఫైనాన్షియల్ లెటర్ శ్రీ కౌన్సిలర్ డేనియల్.. చిన్నరాజా.ఖావీఖ పులి అచ్యుత. బీజేపీ పార్టీ నాయకులు.+ఎ శివారెడ్డి. సత్యనారాయణ విశ్వకర్మ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి. బీజేపీ పార్టీ ఓబిసిమోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బండి కట్ల శారద. మహిళా మండలిఅధ్యక్షులు. మేరీ గౌసియా.పాల్గొన్నా రు. ప్రధానమంత్రి విశ్వకర్మ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలపై నివృత్తి చేసుకున్నారు.



# అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాలు.



ు రూ. 1.80 కోట్లతో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి భూమి పూజ.

ఆలమూరు, : కూటమి అధికారంలోకి వచ్చాక పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి లేమితో ప్రజలు అనేక ఇక్కట్లు ఎదుర్కొనేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక రహదారులు, డ్రైనేజీలు మొదలైన సదుపాయాలు కల్పన వేగంగా జరుగుతుందన్నారు. తాజాగా గ్రామాల్లో వైద్యారోగ్య సేవలు మెరుగుదలకు, అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారు తెలియజేశారు. ఆలమూరు మండలం నర్సిపూడి, పెనికేరు, కలవచర్ల, పినపళ్ళ, చింతలూరు గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి భూమిపూజ చేశారు. రూ. 36 లక్షలతో ఒక్కొక్క ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించనున్నట్లు, మొత్తం రూ. 1.80 కోట్లతో ఐదు ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తి చేయనునట్లుగా అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ముద్రించిన ఫోన్ బుక్ లో ఎంతో సమాచారం దాగి ఉంది.

ఆలమూరు, : యుటిఎఫ్ ముద్రించిన ఫోన్ బుక్ లో సమాచారం ఉపయుక్తంగా ఉందని ఆలమూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) పేర్కొన్నారు. ఆలమూరులో మండల యూటీఎఫ్ అధ్యక్షులు జిజే పుత్ర కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఈదల చేతుల మీదుగా ఫోన్ బుక్ ఆవిష్కరణ నిర్వహించారు. సుమారు రెండు దశాబ్దాలగా ఆలమూరు మండల యూటీఎఫ్ శాఖచే ప్రచురితమవుతున్న యుటిఎఫ్ ఫోన్ బుక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దీనిలో మండల అధికారులు ఫోన్ నెంబర్ల, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల ఫోన్ నెంబర్లు, ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల వివరాలతో ఈ ఫోన్ బుక్ ప్రచురితమయి ఆదరణ పొందుచున్నదని అన్నారు. యుటిఎఫ్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి నాగేశ్వరరావు, మండల గౌరవ అధ్యక్షులు అద్దరి శ్రీనివాస్ రావు, జిల్లా సెక్రెటరీ ఎస్ .సత్యవేణి, నాయకులు చంద్రమోహన్, ఎన్. శ్రీనివాసరావు, ఏకే ఖాన్, వై. వి. వి. రమణలు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

వాజేడు మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో గురువారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. అంబటిపల్లి గ్రామానికి చెందిన వడ్ల వినోద్ (30) అనే యువకుడు పొలంలో జరిగిన ట్రాక్టరు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, వినోద్ తన పొలంలో ట్రాక్టరుతో రూట్ వెయిటర్ పనులు నిర్వహిస్తున్న సమయంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద నలిగిపోయిన వినోద్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాద విషయం తెలుసుకున్న గ్రామ నూతన సర్పంచ్ లావణ్య వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వినోద్ మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబంలో ఆయన ఏకైక ఆధారమని తెలిసింది. యువకుడి అకాల మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఉప సర్పంచ్ గా ఎన్నికైన శేరికర్ పండరి నాథ్‌కు శాలువాతో సన్మానం చేసిన వీర శైవ లింగాయత్ సమాజ్

సంగారెడ్డి)సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పరిధిలోని తంగడపల్లి వీరశైవ లింగాయత్ సమాజ్ భక్తుల మధ్యన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు,ఉప సర్పంచ్ లకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ గ్రామం నుండి వీరశైవ లింగాయత్ సమాజ్ నుండి ఉప సర్పంచ్ గా ఎన్నికైన శేరికర్ పండరి నాథ్ కు పూజ గురువార్యులు ష , బ్ర 108 శ్రీ శ్రీ శివయోగి శివచర్య పవిత్ర హస్తంలచేత శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.మాజీ ఎంపీటీసీ తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ మాట్లాడుతూ వీర శైవ లింగాయత్ సమాజ్ నన్ను ఆశీర్వదించి ప్రేమ భక్తి మార్గంలో నడుచుకోవడం గతంలో నాకు ఎంపీటీసీ గా ఆశీర్వదించి నేడు మా మా ప్రజలు నన్ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు అందువలన ఆశీర్వదించినందుకు మీ కరములచే శాలువాతో సన్మానం చేయడం నాకు గర్వకారణం కాబట్టి మీకు, మా గ్రామ ప్రజలకు హృదయ పూర్వక నమస్కారములు చేశారు.




Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com